శ్రవ్య నాటిక:



(కారు ఆగిన చప్పుడు, పదధ్వనులు)

ప్రసూన: ప్రసాద్...ఎంత బాగా నృత్యం చేస్తావు నువ్వు.

ప్రసాద్: యూరప్‌లో వేరే పనేముంది?

ప్రసూ: నాతో లాగే ఎంతమందితో డ్యాన్సు చేశావో.

ప్రసా: నీవంటి సుందరాంగి నన్ను ప్రేమిస్తుందని తెలియనప్పుడు ఎంతమందితోనో చేశాను.

ప్రసూ: ఇకమీదట?

ప్రసా: మైసూర్ పాక్ రుచిచూసిం తరవాత, మరమరాలు రుచిస్తాయా...

ప్రసూ: ఎక్కడికక్కడే మైసూరు పాకూ, జిలేబీ.

ప్రసా: కాదు ప్రసూనా! చాలా ప్రొద్దుపోయింది. మీవాళ్లేమయినా అంటారు! యింత లేటుగావస్తే.

ప్రసూ: మేమేం, ఇక్ష్వాకులనాటివాళ్లమనుకున్నావేమిటి? మా నాన్నగారు నాలుగుమాట్లు యూరప్ వెళ్లేరు.

ప్రసా: నువ్వింకా వెళ్ళలేదుగా, నిజంగా యూరప్‌లో జీవితం యెంతబాగుంటుంది. మనవాళ్ళకు బ్రతకడమంటే యేమిటో తెలియదు. మళ్ళీ ఒక యుద్ధం వస్తే బాగుండును.

ప్రసూ: యుద్ధంవస్తే నన్ను విడిచిపెట్టి వెళ్ళిపోతావు బాబోయ్.

ప్రసా: నిన్ను విడిచి వెళ్తానా? యూరప్‌లో అందగత్తెలమని కొవ్వెక్కి కొట్టుకుంటేవాళ్ళందరికీ యీ సౌందర్యరాసిని చూపించి వాళ్లు బేజారెత్తి పారిపోయేటట్లు చేస్తాను.

ప్రసూ: అబ్బబ్బ! యీ మిలిటరీవాళ్ళకీ వాగ్ధోరణి యెవరు నేర్పారో!

ప్రసా: బ్రహ్మచర్యం.

ప్రసూ: అబ్బో...ఋషిపుంగవులు...రా లోపలికి...మా అమ్మ ఏమీ అనదులే.

ప్రసా: మీ నాన్నగారు?

ప్రసూ: ఆయన బావగారుపోతే అప్పగార్ని చూడడానికి వెళ్లేరు.

*          *          *

లక్ష్మయ్య: బాబూ! బండి సిద్ధంగా వుంది.

నరశింగరావు: అప్పా! పోయిన బావకోసం దుఃఖపడకు, ఉన్న విద్యాసాగర్ని చూచుకుని మనస్సు తృప్తిబరచుకో...

మహాల: ఎంత ఆపుకున్నా దుఃఖం ఆగుతుందా నాయనా... నలభైఅయిదేళ్ళు కాపురం చేస్తిని. నీ భార్యకు ఋణపడినువ్వూ, ఆయనకు ఋణపడి నేనూ ఒకళ్లనొకళ్ళం గౌరవించుకోకుండా పోయినాము. ఇన్నాళ్ళు కాపరం చేసినా, ఏదో జీవితం వెళ్ళబుచ్చడానికి సరిపోయిందేగాని వెనకాల ఏమీ లేదు. ఇహానీ మేనల్లుడంటావ్వూ, ఓవర్ సీయర్ పరీక్షయినా ఉన్నమాటేగాని, ఉద్యోగం మాట తలపెట్టడు. ఎప్పుడో ఏవో యంత్రాలూ అవీ తయారుచేస్తానని, ఏవేవో

డా॥ గాలి బాలసుందర్రావు

బొమ్మలు వేసుకుకూర్చుంటాడు. ఈ దేశం దరిద్రంతీరుస్తే యింజనీర్లే తీర్చాలంటాడు.

నర: ఆమాట నిజమే; అటువంటివాళ్లకు తగిన అర్ధబలమే వుంటే ఏకార్యమయినా సాధిస్తారు.

మ: నువ్వూ అట్లా అంటే యెట్లా నరశింగరావు?

నర: అక్కయ్యా నీకు బావకున్నంత పూర్వాచారంవుందా.

మ: ఇంకా యేం పూర్వాచారం నాయనా, కొడుకెప్పుడూ గూడేల్లోనే నాయె...నాకంత పట్టింపు లెప్పుడూ లేవు, నాకందరూ సమానంగానే కనపడతారు. అయినా యిప్పుడా సంగతియెందుకు?

నర: నేనూ పెద్దవాణ్ణయినాను, నెత్తురుపోటు యేర్పడింది. ఏవేవో సంస్థలన్నీ పెట్టేను. నాకూ మిల్లులూ అవీ వున్నవి. ప్రసూన పెద్దదయింది, దానికి తల్లి పోలిక వచ్చింది. దాని తర్ఫీదుతో అది కేవలం మొగరాయుడుగా తిరుగుతోంది.

మ: ఏదో పదిలక్షల ఆసామీకి ముద్దులకూతురు. అయినా ఆగరదాలన్నీ నాగరీకులకు ఉన్నవేగా, ఈ కాలంలో తిరగని ఆడపిల్లుందా యేమిటి? పురుషుడికెంత స్వేచ్ఛవుందో స్త్రీకి అంతస్వేచ్ఛ వుండాలంటాడు నీ మేనల్లుడు కూడాను.

నర: ఆ వయస్సులో నేనూ అట్లాగే అన్నాను. ఈనాటికి నాకూతురు మాఆవిడలాగా తయారౌతోందేమోనని భయంగా వుంది.

మ: మీ ఆవిడకేం కోరి చేసుకొన్నదేగా నాయినా?

నర: చేసుకున్నప్పుడు, ప్రేమవివాహం బాగానే వుంది. పదేళ్లదాకా భార్యావిధేయుడుగా జీవించడం సరదాగానే వుంది. అదంటే గడగడలాడటం ఆనందకరంగానే వుండేది. కాని వయస్సు మళ్లినకొద్దీ ఆ విషయాలే బాధకలిగిస్తున్నవి.

మ: నీభార్య నిన్ను చేసుకున్నట్లే నీకూతురు ఎవర్నో ప్రేమవివాహం చేసుకుంటుందనేనా నీభయం?

నర: ప్రేమవివాహం చేసుకుంటే ఇబ్బందిలేదు కాని డబ్బున్నవాడికూతురంటే ఎన్ని విధాల వంచించాలో అన్ని విధాల వంచించడానికి యీకాలపు కుర్రకుంకలు కాచుకునివుంటారు. ఎవరయినా గుణశాలున్నవాణ్ణి చూసుకుంటే బాగానే వుంటుంది.

మ: నాయనా...ఎవరి కర్మ ఎల్లావుందో అల్లా జరుగుతుంది. నీ తల్లిదండ్రులు పోవడం, మేము నిన్ను పెంచడం నువ్వు మీబావగారి ఒద్దికలు పడలేక పట్టణం పోవడం, అక్కడ లక్షాధికారి కూతురు నిన్ను గాంధర్వవివాహం చేసుకోడం నువ్వింతవాడివి కావడం, ఇప్పుడు కూతురేం చేస్తుందోనని తహతహలాడడం ఇవన్నీ - ఆ పరాత్పరుడి సృష్టివిచిత్రాలే నాయినా. అయినా నా ఆచారంసంగతి దేనికొచ్చిందో చెప్పలేదే?

నర: అది ఒక సంకల్పంతో అడిగాను. సమయం వచ్చినప్పుడు చెప్తాను. నేను వచ్చేవేళకు వస్తాన్నాడు విద్యాసాగర్. యింకా రాలేదే.

మహా: వస్తాడు. తొమ్మిదయిందా?

నర: ఒక నిముషం తక్కువ. అదుగో దొర్ల పంక్చ్యువాలిటీతో వచ్చాడు.

విద్యా :— ధూర్తతో తిరిగేవాడివి, గనక దొరలకు తప్ప యితర్లకు పంక్చ్యువాలిటీ వుండ దనుకుంటావు మామయ్యా.

మహా : మామయ్య వెళ్తున్నాడు విద్యా సాగరం, నాలుగురోజులుంటా డనుకుంటే.

నర : ఇం కె న్నా ళ్ళుండ మం టా వక్కయ్యా... నెల్లాళ్లయింది నేను వచ్చి. ఇంకా ఎన్నాళ్ళుండను? అయితే విద్యా సాగర్ నీ చదువు పూర్తి అయిందిగామల్నా మరి ముందు ఏం జేస్తావు?

విద్యా : నా జీవితం గ్రామోద్ధరణకూ, నిర్మాణ కార్యక్రమానికీ ధారపోయడానికి నిశ్చయించుకున్నాను.

నర : మంచిదే. ఈనాటి విద్యావంతులు చేయవలసిన పనే అది.

విద్యా : మామయ్యేనా మాట్లాడేది?

నర : ఏం ధనికుణ్ణయినంత మాత్రాన కాలగతిని గుర్తించలే ననుకున్నావా విద్యా సాగర్.

మహా : ఇన్నాళ్లు ఆయన వున్నారు గనక యిల్లు గడిచింది. ఇహనయినా ఏదో జీవనోపాధి కల్పించుకోకపోతే ఎల్లా నాయనా.

నర : నేనుండగా ఉద్యోగం ఎందు కక్కయ్యా.

మహా : మేము నీవాళ్ళ మయితే మట్టుకు మీ ఆవిడవాళ్ళం గావద్దు నాయనా.

నర : అదీ నిజమే...(నిట్టూర్పు) కాని విద్యాసాగర్‌కు యిష్టమయితే మంచి ఉద్యోగం యిప్పిస్తాను. కాని చాలా బాధ్యతగల ఉద్యోగం చాలా కష్టపడిచేయ వలసిన పని.

విద్యా : నా ఆశయం చెప్పేగా మామయ్యా...

నర : నీ ఆశయ్యానికి అనుగుణమయిన పనే అది. ధనం లేకపోతే యే ఆశయమూ సిద్ధించదు. మెదడు పని చెయ్యాలంటే ఆర్థిక సమస్యలు లేకుండా వుండాలి.

విద్యా : డబ్బు వున్న బంధువులదగ్గిర వుద్యోగం ఆత్మగౌరవాన్ని నాశనం చెయ్య వచ్చును.

నర : యజమానులందరూ ఆత్మగౌరవానికి భంగం కలిగించరు నాయనా...

మహా : ఇల్లా ఎదిరించి మాట్లాడేవాడికి ఎవ్వ డుద్యోగమిస్తాడు ?

నర : నే నిచ్చే వుద్యోగానికి అల్లా నిర్భయంగా మాట్లాడేవాడే కావాలి. విద్యా సాగర్ నీ ఆత్మగౌరవానికి ఆశయాలకు విరుద్ధం కాని ఉద్యోగం యిస్తాను పట్నం వస్తావా ?

విద్యా : నువ్వింత మంచి యజమాని వనుకోలేదు మామయ్యా.



రెండు వేరువేరు ఇన్స్యూరెన్స్ కంపెనీల ఏజెంట్లు ఒక క్లబ్బులో సమావేశమైనారు. ఇద్దరూ వారి వారి కంపెనీల గొప్పతనాన్ని గురించి చెప్పుకోవటం మొదలు పెట్టారు.

"మా కంపెనీలో యిన్స్యూర్ చేసిన ఒక పెద్దమనిషి, పోయిన శుక్రవారం నాడు చనిపోయాడు. శనివారం వుదయాని కల్లా, ఆయన వారసులకి మాకంపెనీ వాళ్లు చెక్కు పంపించేశారు" అన్నాడు ఒక కంపెనీ ఏజెంట్,

"ఓస్; ఇంతేనా! బొంబాయిలో మా కంపెనీ హెడ్ ఆఫీసు ఇరవై అంతస్థుల పెద్ద భవనంలో పదమూడో అంతస్థులో వుంది. ఇరవయ్యో అంతస్థులో పనిచేసే ఒక పెద్దమనిషి మాకంపెనీలో ఇన్స్యూర్ చేశాడు. ఆయన గత గురువారంనాడు ఆ ఇరవయ్యో అంతస్థు కిటికీలోంచి కిందికిదూకేస్తూ మా ఆఫీసు కిటికీ దగ్గరకు వచ్చేసరికి మా కంపెనీవాళ్లు ఆయన చెక్కు ఆయన చేతికి అందించేశారు." అన్నాడు రెండో కంపెనీ ఏజెంటు.

లక్ష్మి : బండివచ్చి గంట అయింది బాబూ...

నర : వస్తున్నా లక్ష్మయ్యా...అక్కయ్యా వెళ్లివస్తాను. ఉద్యోగానికి ఏర్పాట్లు చేసి కబురంపిస్తాను. కాని చాలా బాధ్యతగల వుద్యోగం చాలా కష్టసాధ్యమయినపని.

మహా : క్షేమంగా చేరినట్లు వుత్తరం రాయి తమ్ముడూ.

(కారు స్టార్టుఅయిన ధ్వని హారన్ చప్పుడు)

* * *

(నరసింగరావు డ్రాయింగురూము.

ప్రసూన, ప్రసాద్ :— రేడియోలో:
వెఱ్ఱుకడలిలో మునిగినవారికి
తరతమభావము కలిగెడునా,
ప్రణయకౌముదీ ప్రసరణభావము
పర్వతావళిని భయపడు నా
పూర్ణకౌముదీ పులకితవార్ధి
మలయపవనుగని నిలచెడునా
ఎద లోపలగల ఎదకదలించెడు
మనురభావమే నీలాంబరమై
ఏలకలిగెనో యించుక తెలియని
పులకాంకురములు పుల్లపింఛమై

ఆడవాళ్ల పెట్టెలో అందమైన ఒక అమ్మాయి కూర్చొని వున్నది. కిటికీకి అవతల ప్లాట్‌ఫారం మీద నల్లటి మొద్దుమనిషి ఒకడు నిలబడి వున్నాడు. బండిలో ఆ అమ్మాయికి ఎదురుగుండా ఒక ముసలమ్మగారు కూర్చొని వున్నది. బండి కదిలేటంత వరకు ఆ అమ్మాయి కానీ, అవతలవున్న మనిషి కానీ, ఒక్కమాటైనా మాట్లాడుకో లేదు. కానీ, తీరా బండి బయలుదేరే సమయానికి ఆ అమ్మాయి వెక్కి వెక్కి ఏడవటం మొదలు పెట్టింది. తనకెందుకు లెమ్మని వూరుకోలేక ఆ అవ్వగారు ఆ అమ్మాయిని బుజ్జగించబోయి "ఆయన నీ పెనిమిటా అమ్మా? పాపం... విడిచిపెట్టి పోతున్నందుకే కాబోలు, అంతగా విచారపడుతున్నట్లున్నావు?" అన్నది.

"లేదండి అవ్వగారూ, మళ్లీ మూడు రోజుల్లోనే యీయన దగ్గిరికి వచ్చి వుండాలి కదా అని దిగులు వేస్తున్నదండీ!" అన్నది ఆ అమ్మాయి, వెక్కి వెక్కి ఏడుస్తూనే.

# ఆజ్ఞ

నా హృదయమొక్క నాట్యమయూరము
ఊరుముకు మెరుపుకు వెరువనిదై.

ప్రసూ: అబ్బ ఎంత అందమయినపాట.

ప్రసా: ఎవడో కవి మనలాంటివాళ్లను చూచి వ్రాసివుంటాడు.

ప్రసూ: ఏం మనకేం?

ప్రసా: ప్రేమపిచ్చి పట్టకపోతే నీలాంటి ధనికుడి కూతురు నాలాంటి పేదవాణ్ని ప్రేమిస్తుందా.

ప్రసూ: (రేడియోలోని పాటలను అనుకరిస్తూ).

వలపుకడలిలో మునిగినవారలు
తరతమభావము వలచేదేదో

(కారు ఆగినచప్పుడు)

ప్రసూ: ఎవరది? నాన్నగారు వచ్చినట్లుంది.

ప్రసా: అయితే నే నెళ్తాను.

ప్రసూ: ఎందుకు ఉండు నిన్ను నాన్నగారికి పరిచయం చేస్తాను.

(పదధ్వనులు)

ప్రసూ: నాన్నగారూ... ఇప్పుడేనా రావడం.

నర: ఇప్పుడేనమ్మా... యీాయ నెవరు?

ప్రసూ: నా స్నేహితుడు కెప్టెన్ ప్రసాద్ అని...

ప్రసా: నమస్తే.

నర: (నమస్తే) ఏం చేస్తున్నావు, నాయనా నీవు?

ప్రసా: ఇప్పుడే ఆర్మీనుంచి డీమాబ్ అయినాను. గవర్న్మెంటు సర్వీసుకు ప్రయత్నం చేద్దామనుకుంటున్నాను.

నర: ఊహు... ఏవూరు మీది?

ప్రసా: మా దీవూరని చెప్పడానికి లేదండి, మా అమ్మ నాన్న చిన్నప్పుడే పోయినారు.

నర: కనబడుతూనే వుంది.

ప్రసూ: ఈయన్ను నేను మిలిటరీ టాటూలో కలుసుకున్నాను నాన్నా.

నర: ఎక్కడ కలుసుకున్నావని నేనడగ లేదే?

ప్రసూ: మీ ధోరణిచూస్తే ఆసంగతి అడుగుతారని తోచి ముందే చెప్పేను. ఇతన్ని నేను గాఢంగా ప్రేమిస్తున్నాను. నాన్నగారూ. అలిసి వచ్చారు గాముల్ను విశ్రాంతితీసుకోండి, రా ప్రసాద్.

ప్రసా: ఆ నమస్కారం. సార్. శెలవు...

నర: (నిట్టూర్పు) అట్లా తర్ఫీదు చేసింది దాన్ని.

దుర్గాంబ: ఏమండీ, అల్లా వున్నారు? పాపం విద్యాసాగర్ తండ్రి లేనివాడయినాడు గాముల్ను...

నర: తండ్రివుండీ ప్రసూన లేనట్లే వుందిగా? అమ్మాయి వెంట వేసుకుతిరిగే ఆమిలిటరీవాడెవడు.?

దుర్గాం: అతనిప్పుడు మిలిటరీలో లేడు.

నర: దేంట్లోనూ లేడులే...

దుర్గాం: ఎందుకంత తృణీకారం, అతనంటే?

నర: ఇంటికొచ్చి నాహ్వానించి నువ్వు మర్యాద చేస్తుంటే నేను తృణీకరించినమాత్రాన ఏం ప్రయోజనం?

దుర్గాం: ప్రసూన అతన్ని గాఢంగా ప్రేమిస్తోంది.

నర: గాఢంగా ప్రేమిస్తే బాగుంటేది. ప్రేమించిందిట! ఎవణ్ణడిగి ప్రేమించింది?

(కోపం)

దుర్గాం: నేను మిమ్మల్నెవర్నడిగి ప్రేమించాను?

నర: పెద్దవాళ్ళు నడక్కుండా యీడొచ్చిన పిల్లతో ఎవడన్నా అట్లా ప్రవర్తిస్తాడా?

దుర్గాం: ఎల్లా ప్రవర్తించాడు?

నర: సోఫాలో ఆనుక్కూచున్నాడు.

దుర్గాం: వాళ్లింటో సోఫాలో ఆనుకు కూచున్నారు. మీరు నన్ను పార్కుల్లోనే ఆనుక్కూచునేవారే? ఈడొచ్చి ప్రేమించుకున్నవాళ్ళు పెద్దవాళ్ళనడిగి ప్రేమిస్తారేమిటి?

నర: మరి ఎవర్నడిగి ప్రేమిస్తారేమిటి?

దుర్గాం: తమ హృదయాలను. మీరు మా నాన్ననూ మీ నాన్ననూ అడిగాకే ప్రేమించారా నన్ను?

నర: నా సంగతి వేరు. వాడికీ నాకూ పోలి కేమిటి?

దుర్గాం: అవును ఏ పోలికా లేదు.

నర: వాడెవడో తెలియదు ఎవడి కొడుకో తెలియదు ఏ వూరో తెలియదు. ఆఖరుకి గాడిదెకి ఒక సబ్‌యినస్పెక్టరు ఉద్యోగమయినా వస్తుందో రాదో తెలియదు.

దుర్గాం: అతనికి రావడానికి అవకాశమన్నా వుంది. నేను మిమ్మల్ని ప్రేమించే నాటికి మీ కదీ లేదే?

నర: వాడి మొఖం చూస్తేనా ఆస్తి చూసి దానివెంబడిబడ్డవాడులా వుంది గాని ప్రేమించి నిర్వాకం చేసేవాడిలాగా లేదు.

దుర్గాం: డబ్బున్న తండ్రు లందరూ ఒకటేనన్లేవుంది.

నర: ఏం?

దుర్గా : సరిగ్గా మా నాన్న మిమ్మల్ని చూసి యిల్లాగే అన్నాడు.

నర : మరి నన్నెందుకు ప్రేమించావు నువ్వు?

దుర్గా : నేను స్వతంత్రమంటే, ప్రాణాలు విడిచేదాన్ని. మా నాన్నగారు మిమ్మల్ని పెళ్ళి చేసుకుంటానికి సుతరామూ వీలులేదన్నాడు. నేను సుతలామూ చేసుకోకతప్పదని చేసుకున్నాను.

నర : సరే! అదీ ఆ తల్లికూతు రనిపించుకుంటోంది...

దుర్గాం : ఆ తల్లిని చేసుకోబట్టే మన మీ మాత్రంగా వున్నాము. ఊరికే నోరు జారవిడవకండి.

నర : ఇదుగో దుర్గా...జీవిత మంతా నీ మాట చెల్లించాను. ఇష్టమయినా కష్టమయినా చెల్లించాను. ఈ ఒక్క విషయంలో నా యిష్టం చెల్లించు. ప్రసూన విషయంలో నాకితర ఆలోచనలున్నాయి.

దుర్గాం : ప్రసూన ఎవర్ని ప్రేమిస్తే వాణ్ణి చేసుకుంటుంది. దానికి మీ ఆలోచనలేమీ అక్కర్లేదు.

నర : అల్లా కాదు. దానికి యోగ్యుడయిన వరుణ్ణి చూసి పెళ్లిచేసేభారం నాది. నా యిష్టం లేకుండా ఏపనీ యికమీదట జరగడానికి వీలులేదు. ఇది నా ఆజ్ఞ.

దుర్గాం : మీఆజ్ఞలు లక్ష్మయ్య కియ్యండి. నాకూ దానికీ గాదు. ప్రసూన ప్రేమించిన వాణ్ణి వివాహం చేసుకు నేటట్లు చూసేభారం నాది. నా కిష్టంలేకుండా మీ రేపనీ చెయ్యలేరు. ఇది నా ఆజ్ఞ.

నర : సరే చూస్తాను.

దుర్గాం : సరే నేనూ చూస్తాను. (గబగబా నడిచిపోతుంది.)

నర : ఏం నడక ! ఈ నడకు భ్రమసే యీ స్థితికి వచ్చాను. లక్ష్మయ్యా...

లక్ష్మ : ఏం బాబూ...

నర : లక్ష్మయ్యా ... నువ్వు నా కెన్ని విషయాల్లోనో ఆలోచనలు చెప్పేవు !

లక్ష్మ : నౌకరీ ముండావాణ్ణి - నాఆలోచన లెందుకుబాబూ...

నర : లక్ష్మయ్యా...నువ్వు విద్యాసాగర్‌ను చూశావుకదూ...

లక్ష్మ : చూడకేం బాబూ..మీతో నేనూ వస్తినిగా.

నర : అమ్మాయిని, వెంబడేసుకుని తిరిగే వాణ్ణి చూశావుగా...

లక్ష్మ : ఇప్పుడే కారు దిగివచ్చాడు బాబూ, చూశాను.

నర : ఈ యిద్దరిలో ఎవరు ప్రసూనకు తగిన వరుడో చెప్పు.

లక్ష్మ : మనం తగినవాడనుకుంటే ఏం ప్రయోజనం బాబూ ... అమ్మాయిగారికి యిష్టం వుండవద్దూ ?

నర : దానికేం తెలుసును. ఆ ప్రసాద్ మొఖం చూస్తే నీకేమనితోస్తోంది లక్ష్మయ్యా.

లక్ష్మ : ఉట్టి సోదాపిల్లకాయలాగా వున్నాడు బాబూ...

నర : సరీగ్గా కనిపెట్టేవు. నా ప్రాణం పోయినా ప్రసూన వాణ్ణి చేసుకుంటానికి వీలులేదు.

లక్ష్మ : కేవలం మొగం చూసి అల్లా అనుకోగూడదు బాబూ అమ్మాయికూడా యీ తౌనులో ముక్కేగా. మీరు పంతంపడితే ఆమే పంతంబడుతుంది. పిలిచి నచ్చచెప్పండి.

నర : చెబితే అది వినదు, లక్ష్మయ్యా. విన్నా ఆ తల్లి విననీదు.


లక్ష్మ : అదీ నిజమే.

నర : లక్ష్మయ్యా...

లక్ష్మ : బాబూ...

నర : నేను పెద్దవాణ్ణయినాను.

లక్ష్మ : నాకన్నానా బాబూ...



రవి వెజిటబుల్
హేర్ ఆయిలు
శిరోజములను పెంపొందించి తుమ్మెద నలుపుగ నుంచి కేశ సౌందర్యమునకు తోడ్పడును. సోల్ ఏజంట్లు:
ది న్యూస్టార్ అండ్ కో
తండియార్పేట.
మద్రాసు 21.

అబలసుధ
స్త్రీల కుసుమ వ్యాధులు, అకాల బహిష్టు, ఋతుబద్ధము, ఋతుశూల, ఓడలునొప్పులు, తలనొప్పి, గుండెదడ. కాళ్లు లాగుట, మనస్థిమితము లేకపోవుట, నిద్రపట్టకుండుట, నడుమునొప్పులు, బలహీనత, మలబద్ధము, హిస్టీరియా మొ॥ హరించును.
సీసా రు. 3/- వి. పి. రు. 1/-
ఇండియన్ మెడికల్ హౌస్,
లక్ష్మీ టాకీసు రోడ్డు - విజయవాడ-2

నారసింహ లేహ్యము


బంగారు చేర్చబడినది. హేమము, నిర్మాక, నిస్సత్తువ, శుక్లనష్టమును హరించి బలమును, కాంతిని, వీర్యవృద్ధిని కలిగించు వరప్రసాదము—
20 తు॥ డబ్బి రు. 3-4-0 పోస్టేజి 12 అ.
ఇ. సి. ఎ. & కంపెని. "ఆయుర్వేదసమాజం"
పెరిదేపి- నెల్లూరు జిల్లా.




# ★ ఆజ్ఞ ★

నర : నీకు నాకున్న బాధ్యతలు బాధలూ లేవు. అనేక మనోవ్యధలతో నా ఆరోగ్యం భగ్నమైపోయింది.

లక్ష్మ: మీ బాధలు నా బాధలే బాబూ కాకపోతే నేను బ్రహ్మచారిముండావాణ్ణి;

నర : కనకనే నీకు భార్యా బాధలేదు. అది సగం ఆరోగ్యానికీ ఆయుర్దాయానికీ కారణం.

లక్ష్మ : నిజమే బాబూ;

నర : లక్ష్మయ్యా, నేను బ్రతికివున్నా లేకపోయినా విద్యాసాగర్ని కనిపెట్టి వుండు. వాడే నా ఆస్తికీ నా కుమార్తెకూ కూడా కర్త, అది నా సంకల్పం.

లక్ష్మ : నీ మాట ఎప్పుడయినా జవదాటినా బాబూ; అమ్మాయిగారితో మాట్లాడకుండా ఏపనీ చెయ్యవద్దు. అదుగో అమ్మాయిగారు కూడా వస్తున్నట్లుంది. నచ్చచెప్పి చూడండి. నే నెళ్తాను.

నర : ప్రసూనా.

ప్రసూన : ఏం.

నర : ఇట్లా కూర్చో.

ప్రసూన : నేను పోవాలి నాన్నగారూ టైం అయింది.

నర : వాడితోనేనా ?

ప్రసూన : ఆయన...

నర : ప్రసూనా ; నేను నీకు తండ్రిని, నీకు తగిన వరుణ్ణి కుదిర్చే బాధ్యత నాది, నీకు అన్నివిధాలా విద్యాసాగర్ తగినవాడు. అతని......

ప్రసూన : ఓహో, ఇదా సంగతి, నాన్నగారూ ; నా ప్రాణం పోయినా ఆ పల్లెటూరిబడుద్ధాయిని నేను పెళ్ళి చేసుకోను.

నర : వాడు పల్లెటూరిబడుద్ధాయికాదు. ఏనాడయినా ఒక జాతీయనాయకుడు కాగల సమర్థుడు.

ప్రసూన : కావాలంటే ఒక మంత్రేనా కానీండి, నా కిష్టంలేదు.

నర : నీయిష్టం ఏమిటి ! ఇది నా ఆజ్ఞ.

ప్రసూన : నీ ఆజ్ఞల్ని పాలించేది యీ విషయంలో కాదు. ఈ విషయంలో మా అమ్మ అంగీకారాన్ని పొందేను.

నర : మీ అమ్మ అంగీకారం పొందితే నా అంగీకారం అవసరం లేదనుకున్నావా? మీ యిద్దరు నా ఆజ్ఞ పాలించే విధం నాకు తెలుసును. పో, ఎల్లా నాఆజ్ఞ ధిక్కరిస్తావో చూస్తాను. అబ్బ; అబ్బ ! గుండెల్లోపోటు.

ప్రసూన : చిన్నవాళ్ళ వ్యవహారాల్లో అనవసరంగా జోక్యం కలిగించుకుంటే పోటు రాక యేం చేస్తుంది ?

నర : ప్రసూనా, ప్రసూనా; ఆగు, నేను చచ్చిపోతున్నాను, వెళ్ళిపోయింది. లక్ష్మయ్యా!

లక్ష్మ : ఏమయింది బాబూ!

నర : లక్ష్మయ్యా నాకు నెత్తురు పోటు వచ్చింది. అదుగో ఆ బీర్వాలో నా విల్లుంది. అది మన నకలు. క్రిష్ణస్వామి నాయుడుగారి దగ్గర యిచ్చిరా. వెంటనే విద్యాసాగర్‌కు టెలిగ్రాం యివ్వు. డాక్టర్ని పిలిపించు. త్వరపడాలి.

లక్ష్మ : సరే బాబూ!

*　　　*　　　*

ప్రసూన : ప్రసాద్, అప్పుడే నిద్రా?

ప్రసాద్ : నువ్వొస్తావేమో సినీమా కెళ్ళాలని చూశాను. రాకపోతే పడుకున్నాను.

ప్రసూ : మా నాన్న వైఖరి బాగాలేదు. ఆయనకు కోపం వస్తే నాకు కానీ లేకుండా చేశెయ్యగలడు.

ప్రసా : చేస్తే ఏం చేస్తావు.

ప్రసూ : నాకు ఆస్తి ఎందుకు? పెద్ద ఆస్తి! నాకు నువ్వే పెద్ద ఆస్తి.

ప్రసా : నీ ప్రేమ చాలా గొప్పది. కాని ప్రసూనా నేను నిన్ను చాలా దారుణంగా ప్రేమిస్తున్నాను. నా ప్రేమలో స్వార్థమేమీ లేదు. కాని నీవు చాలా వైభవంలో పెరిగేవు. ధనం లేనిదే నీ జీవితం గడవదు. నిన్ను ఆర్థికంగా నేను నాశనం చెయ్యలేను. నువ్వు నాకోసం నాశనం కావద్దు. నా మాట విను.

ప్రసూ : ఆహా, ఏం స్వార్థత్యాగం, డబ్బు లేకపోతే నువ్వు నా కక్కరలేదన రాదూ.

ప్రసా : అట్లా అపార్థం చేసుకొంటే నే నేం చెయ్యను'

ప్రసూ : అట్లా అయితే వివాహం చేసుకో. ఇద్దరం ఏ గుడిసెలోనయినా కాపరం చేద్దాం.

ప్రసా : పోనీ నాకు ఉద్యోగం వచ్చేదాకా నయినా ఆగు. -

ప్రసూ : నువ్వు జీవితాన్ని ఎదుర్కోలేని పిరికిపందవి ప్రసాద్. పోతున్నాను.

*　　　*　　　*

లక్ష్మయ్య : బాబూ! మీ అప్పగారూ, మీ అల్లుడుగారూ వచ్చారు.

మహా : హామ్యో ఏం తమ్ముడూ ఇల్లా అయిపోయినా వేం - తమ్ముడూ!

నర : ఏడవకు అక్కయ్యా, నెత్తురు పోటుతో పక్షవాతం వచ్చింది. నాయనా, విద్యాసాగర్ యిట్లా కూర్చో. నీకు నేను ఉద్యోగ మివ్వడానికి పిలిపించాను. ఎంత కష్టమయినా నష్టం అయినా నా ఆజ్ఞ చెల్లిస్తానని వాగ్దానం చెయ్యి.

విద్యా : అట్లాగే చేస్తా మామయ్యా.

నర : నీకు యికనీదట అంగరక్షకుడు లక్ష్మయ్యా. ఏ కఠినపరిస్థితుల్లో నయినా అతన్ని సంప్రతించు. అక్కయ్యా, నువ్వు విద్యాసాగర్ వాగ్దానానికి సాక్షి.

మహా : వాడు ప్రాణం పోయినా మాట తప్పడు తమ్ముడూ.

నర : లక్ష్మయ్యా, బంధువులకు సత్కారాలు ఏర్పాటు చెయ్యి.

లక్ష్మ : రండి బాబూ.

దుర్గాం : ఏమిటండీ విద్యాసాగర్‌కు మీరిచ్చే వుద్యోగం ?

నర : నా సర్వస్వానికీ హక్కుదారయ్యే వుద్యోగం. నా ఆస్తిని మూడుభాగాలుగా చేశాను. ఒకటి నీకు సర్వహక్కులతో. రెండవభాగం ప్రసూనకు......

దుర్గాం : మాతోటి ఆ త్యాగానికి, జ్ఞానా?

నర: అయినా, అందరికీ. యీఆస్తి ప్రసూన విద్యాసాగర్ని పెళ్ళి చేసుకుంటే నే. ఇందులో ఏ వొకరు అభ్యంతరం పెట్టినా, నా ఆస్తి అంతా యూనివర్సిటీకి రాసేశాను.

దుర్గాం : ఇది నా తండ్రియిచ్చిన ఆస్తి. మీ యబ్బసొమ్మని మీ మేనల్లుడికి రాస్తారా. మార్చండి ఆ విల్లు మార్చండి...

నర : మార్చను నేను చస్తే ఆ విల్లు మార్చను. నేను చచ్చికూడా నా ఆజ్ఞ నెరవేర్చేటట్లు చేస్తాను. ఇది నా ఆజ్ఞ, ఇది నా ఆజ్ఞ.

దుర్గాం : ఈ ఆస్థిఅంతా పోయినా నేను నా కూతుర్ని విద్యాసాగర్‌కు యివ్వను.


నర : మీ ప్రాణాలు ఇందుకు వొప్పుకోకపోతే విద్యాసాగరేవొప్పుకోడు. అందుకనే వాడిచేత ముందే వాగ్దానం తీసుకొన్నాను. అబ్బ! అబ్బ! అమ్మో.

దుర్గాం: అమ్మో, అమ్మో, పోయినా

(55-వ పేజీ చూడండి)

VB. 8178

ఈ తలనొప్పి భరింపలేనంతగా ఉన్నది—



## మీటింగును నేను రద్దుచేయవలసి వస్తుంది!

(కాని వారి కార్యదర్శికి సారిడన్‌ను గురించి తెలిసి యుండెను)

నేటి మీటింగును రద్దుచేయవలసివస్తుంది. ఈ భయంకర తలనొప్పితో నేను దానికి హాజరవలేను.

నా వద్ద సారిడన్ ఉన్నదండీ. మీరు దానిని ఏల పుచ్చుకోకూడదు?

ఈ నొప్పి మందులు నాకు నచ్చవు. అవి నన్ను తారుమారు చేస్తాయి. నాకు చెమటను పుట్టిస్తాయి.

సారిడన్ అలాచేయదండోయి! ఇది మరోమాదిరి మందు —మీరు మరల నిజంగా తాజాగా ఉండేటట్లు అది చేస్తుంది. ఈ బిళ్లను కొంచము నీటితో నన్ను యివ్వనీయండి...




దీనిలో యాస్పిరిన్‌గాని, మత్తు మందులుగాని లేవు...పుచ్చుకొన్న తరువాత నిరుత్సాహ పరచే లక్షణములు కలుగవు.

## సారిడన్ నొప్పిని పోగొట్టును


తిహిష్టు రోజులలో: తలనొప్పి, నడుమునొప్పి, మరియు అలుపు. సారిడన్ వల్ల త్వరగా నివారింపబడునని స్త్రీలకు తెలుసు.

జలుబులు మరియు జ్వరములు: సారిడన్ జ్వరమును తగ్గించును. మరియు జలుబును మాన్పును. అసహ్యమైన చెమటగాని, జీర్ణకోశపు అశాంతులుగాని లేవు.

సౌమ్య ఉత్తేజకారి: సారిడన్ నెమ్మదిగా ఉత్తేజపరచి మీకు మరల ఉత్సాహము నిచ్చును. మీరు తాజాగా సమర్థులుగా ఉన్నట్లు మీకు తోస్తుంది. తరువాత అలుపుతో మగతగా ఉండదు.

నొప్పిగా ఉంటే—
సారిడన్‌ను పుచ్చుకోండి

10 బిళ్లల గొట్టము : రు 1-11-0




రోష్‌వారి సాటిలేని సూత్రముతో భారత దేశంలో తయారు

## ★ ఆజ్ఞ ★

(25-వ పేజీ తరువాయి)

రుటండీ, ఏమండీ కొంప మునిగి పోయినా రుటండీ. (ఏడుపు)

మహా : తమ్ముడూ.

విద్యా : మామయ్యా, మామయ్యా !

లక్ష్మి : బాబూ, బాబూ !

ప్రసూ : నా కన్యాయంచేసి ప్రాణాల మీదికు తెచ్చుకున్నాడు.

దుర్గాం : మన ప్రాణాలమీదకూడా తెచ్చిపోయినారే ! కొంప మునిగిందే తల్లీ!

* * *

ప్రసూ : ఏమిటమ్మా ఆ మాటలూ.

దుర్గాం : నువ్వు విద్యాసాగర్ని చేసుకోకపోతే అడుక్కుతింటూ పోవాల్సిందే నే తల్లీ

ప్రసూ : ఏం?

దుర్గాం : నువ్వు వాణ్ణి చేసుకోకపోతే ఆస్తి అంతా యూనివర్సిటీకి పోతుందే.

ప్రసూ : ఇష్టం కానిదాన్ని విద్యాసాగర్ మాత్రం చేసుకుంటాడా ?

దుర్గాంబ : డబ్బుకు మొహం వాచిన వాడు ఏ పనయినా చేస్తాడే.

ప్రసూన : అంత డబ్బుకు కక్కుర్తి పడితే నేనూ వాడికి శాస్తి చేస్తాను. పెళ్ళి చేసుకోంటే ఆస్తి దక్కుతుందిగా, చేసుకొంటే కాపరం చేయ్యాలని లేదే !

దుర్గాంబ : నిజమేనే ?

* * *

మహా : నాయనా ; మనం యీ డబ్బు లేకుండా యిన్నాళ్ళు బ్రతకలేదా. ఈ డబ్బు మనకొద్దు, ఆ రాక్షసితోనూ దాని కూతురుతోనూ మనం వేగలేం బాబూ వెళ్ళిపోదాం పద.

లక్ష్మి : అట్లా కాదు. మహాలక్ష్మమ్మగారూ, అయ్యగారు ఏ కష్ట మొచ్చినా, ఏ నష్ట మొచ్చినా, అయ్యగారి అజ్ఞ చెల్లిస్తానని వాగ్దానం చేశారే.

విద్యా సాగర్, అవునమ్మా, నేను ఆస్తికి కక్కుర్తిపడి యీ పని చెయ్యడం లేదు. ఒకవేళ ప్రసూన అంగీకరించకపోతే చిక్కు తీరిపోతుంది. అప్పుడు నా ఆత్మ మాట తప్పినందుకు వ్యధపడదు.

ప్రసూ : నేను అంగీకరిస్తున్నాను. వివాహానికి అన్నీ సిద్ధంచేయించుకోండి.

మహా : ఇది ఒక అజ్ఞలాగే వుందే.

ప్రసూన : అవును, ఆజ్ఞే.

విద్యా : నన్ను ప్రేమిస్తున్నావా ప్రసూనా ?

ప్రసూన : మనకు ప్రేమతో నిమిత్తం లేదు. పెద్దవాళ్ల ఆజ్ఞలు పాలించడమే పరమావధి.

* * *

(నాదస్వరము)

విద్యా : అదేమిటి ప్రసూనా అల్లా దూరంగా నుంచున్నావేం ? నన్ను అంగీకరించేగా వివాహం చేసుకున్నావు.

ప్రసూన : అంగీకరించి చేసుకోలేదు. ఆస్తికోసం చేసుకున్నాను. నీ జీవితం భగ్నం చేయడానికి చేసుకొన్నాను.

విద్యా : నేను నీకేం ద్రోహంచేశాను ?

ప్రసూన : నా తండ్రికి మేనల్లుడవు కావడం, ఆయన ప్రేమకు పాత్రుడవు కావడం.

విద్యా : ప్రసూనా ; అంత రాక్షసం కూడదు. నేను నిన్ను ప్రేమించాలనీ, సంరక్షించాలనీ మామయ్య విల్లులో అజ్ఞాపించాడు. నేనూ నిన్ను నిజంగా ప్రేమించాను.

ప్రసూన : ప్రేమించావా ; పాపం నీ మూలాన నా ప్రేమ నాశనమైంది. నేనూ నీ ప్రేమ నాశనం చేస్తాను. నువ్వు పరిపాలించదలుచుకున్న మేనమామ గారి అజ్ఞను ధ్వంసం చేస్తాను. పెళ్ళి అయితే నా ఆస్తి నాకు వస్తుందిగా సంచు. నన్ను ముట్టుకోకు.

విద్యా : ప్రసూనా, నేను నీ భర్తను.

ప్రసూ: భర్త వయినంతమాత్రాన ఇష్టం లేని స్త్రీని బలాత్కరించేటంత నీచుడవా?

విద్యా : కాను ప్రసూనా! అసలు నీ ప్రేమను చెరిచేంత నీచుణ్ణే కాను. నేను మామయ్య అజ్ఞ పాలించాను.

ప్రసూ : నేను నా తండ్రి అజ్ఞను పాలించేను కాని, నేను చేసిన పనిలోనుంచి బయటబడే శక్తి నాకుంది. నీవంటి అడర్నాలముద్ద ఏం చెయ్యాలో తోచక కుళ్ళి కుళ్ళి చస్తాడు. పేరుకు మాత్రమే నేను నీకు భార్యను. ప్రేమించేది మరొకర్ని. చెయ్యి ఏం చేస్తావో చెయ్యి! ఆ స్వర్గంలోనో నరకంలోనో వున్న ఆయన ఏం చేస్తాడో చెయ్యనీ.

విద్యా : మామయ్యా, నీ అజ్ఞతో రెండు తరుణ జీవితాలను నాశనం చేశావయ్యా! ★

గదిలో వంటరిగా కూర్చున్న లక్ష్మిదగ్గరకు శాంతమ్మ వచ్చింది.

"నువ్వలా ఉండటం మంచిదికాదమ్మా" అని లక్ష్మిని మందలించింది.

ఇదేమి టన్నట్లు లక్ష్మి ఆశ్చర్యంగా చూసింది.

"ఒకళ్లగురించి మరొకళ్లు క్షోభ పడితే ఊరికేపోదులక్ష్మీ!" అని దగ్గరగా కూర్చొని మెల్లగా "విన్నావా ? రాముకి నీరసంగా ఉందట. నువ్వు సంతోషంగాఉంటే..." అంది. లక్ష్మి అంతవరకూ ఏమీ మాట్లాడలేదు. మధ్యను శాంతమ్మకు ఈబాధ దేనికో లక్ష్మికి అంతుపట్టలేదు. లక్ష్మి తీక్షణంగా చూసి "నువ్వనేది ఏమిటత్తా" అని కాస్త విసుగ్గా అడిగింది.

శాంతమ్మ ఆస్వరం విని కాస్త జంకింది. సమాధానంమాత్రం ఏమీయివ్వలేదు. లక్ష్మి బరువుగా నిట్టూర్చి, తడి నిండిన కళ్ళతో "నేను నాశనమైనా రాము సుఖంగా ఉండాలనిభగవంతుణ్ణిఎప్పుడూకోరుతున్నా ....ఆయనకు అపకారం కలగాలనే కోరిక నాకెప్పుడూ లేదత్తా!" అంటూ తలవంచుకొని ఉద్వేగంతోవచ్చే దుఃఖాన్ని ఆపుకొనే ప్రయత్నమంతా వేళ్లతో మెలివేసే పమిటచెంగుమీద చూపుతూంది.

"ఛీ! ఊరికేఅన్నాను"అంటూ శాంతమ్మ లక్ష్మి కళ్లనీళ్లు గోటితో మెల్లగా మీటుతూ ఊరడించింది. (ఇంకావుంది)


## అతిమూత్రవ్యాధి వారం రోజులలో నెమ్మదించును

మూత్రంలో అధికంగా చక్కెరపోవుట అతిమూత్రవ్యాధిఅంటారు. (Diabetes) ఇది యెంత ఉపద్రవకరమైన వ్యాధిఅంటే, దీనిపాలబడినవారు ఆరోజు కారోజు మృత్యువుకు ఆసన్నమౌతుంటారు. దీనికి డాక్టర్లు ఇనుసులిన్ ఇన్‌జెక్షన్ మాత్రమే కనిపెట్టారు. వాటివల్ల వ్యాధి పూర్తిగా నయం కానేకాదు. ఇన్‌జెక్షన్ల గుణము వున్నంతకాలం మూత్రం చక్కెర తాత్కాలికంగా నిలిచిపోతుంది. ఈజబ్బు లక్షణాలలో ముఖ్యమైనవి దాహం, ఆకలి, తరచుగా చక్కెరతో మూత్రం బయలు వెడలుటము. దురద మొదలైనవి. ఈ వ్యాధి ముదిరితే రాచపుండు, కురుపులు, కంటిపొర ఇతర చిక్కులు సంభవించును. వీనస్ ఛారమ్ ఆధునిక శాస్త్రంలో అద్భుతమైన చికిత్స. దీన్ని వాడటంవల్ల వేనకు వేలమంది మృత్యుముఖంనుండి బయటపడ్డారు. దీన్ని వాడితే రెండవ లేక మూడవ రోజునుండే మూత్రంలో చక్కెర తగ్గించి అత్యధికమూత్రం గూడ నివారిస్తుంది. మూడు రోజుల తరువాత మీకు బాగా తేలికయిస్తుంది. దీనికి పత్యం లేదు. ఇన్‌జెక్షన్లు అవసరం లేదు. ఇంగ్లీషులో వివరములుగల కరపత్రానికి వ్రాయండి. ఉచితంగా పంపుతాము.

50 బిళ్లల బుడ్డి ఖరీదు రు. 6-12-0 లు

ప్యాకింగు పోస్టేజి ఉచితము

వీనస్ రిసెర్చి లేబరేటరీ,

పోస్టుబాక్సు నం. 587, కలకత్తా (A. P. W)